# క్రమశిక్షణతో విద్యను అందించండి



విద్యాచైతన్యం అమలుతీరును తెలుసుకుంటున్న సి.ఎఫ్.బి.టి. బృందం

## సి.ఎఫ్.బి.టి. ప్రాజెక్ట్ డైరక్టర్ నేవల్‌మేక్‌బేయల్

**బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే:** విద్యార్థుల్లో చైతన్యం నింపేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సి.ఎఫ్.బి.టి. ప్రాజెక్టు డైరెక్టర్ నేవల్ మేక్‌బేయల్ పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాల, వెలుగు సమాఖ్యల కార్యాలయాలను పరిశీలించారు. ఈయనతో పాటు సి.ఎఫ్.బి.టి రీజనల్‌డైరక్టర్ మైఖిల్‌లాథన్ పాల్గొన్నారు. గ్రామీణప్రాంతాల్లో విద్యాచైతన్యం అమలుతీరును పరిశీలించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులను పిలిపించి సమస్యలడిగి తెలుసుకున్నారు. విద్యాచైతన్యం పథకం ద్వారా అందుతున్న పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు వంటివాటిని తెలుసుకున్నారు. విద్యార్థులకు క్రమ శిక్షణ కల్గిన వంటి విద్యను భోదించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. అనంతరం మండల ఇందిరాక్రాంతి పథకం సమాఖ్యలో మహిళలతో సమావేశమయ్యారు. విద్యను చైతన్యం పరచడానికి మహిళలు చేస్తున్న కృషిని గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారులను బడిలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎ.పి.ఎం. పద్మావతి, విద్యాచైతన్య జిల్లా కోఆర్డినేటర్ ఆలీఖాన్, సర్పంచిల సంఘం అధ్యక్షుడు జొన్నారామయ్య, విద్యాచైతన్యం మండల కోఆర్డినేటర్ ఆలీబాబ పాల్గొన్నారు.

CfBT Director's Visit to Project School


సాక్షి 24|7

అనంతపురం

మంగళవారం 5-7-2011

వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

34.0°/24.4°


### పాఠశాలలను తనిఖీ చేసిన

# విదేశీ బృందం



విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలిస్తున్న విదేశీ బృందం

హిందూపురం రూరల్, న్యూస్‌లైన్: అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (డీఎఫ్ఐడీ) సెంట్రల్ ఫర్ బ్రిటీష్ టీచర్స్ ఎడ్యుకేషన్ సర్వీసస్ (సీఎఫ్‌బీటీ) అధికారులు సోమవారం మండలంలోని వీవర్స్‌కాలనీ, కొటిపి గ్రామాల పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల ఆరోగ్యం, హాజరు పట్టిక తదితర విషయాలపై రాష్ట్ర సీఎఫ్‌బీటీ ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణితో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ సీఎఫ్‌బీటీ డైరెక్టర్ నెవెల్ మెక్‌బైన్, దేశ సీఎఫ్‌బీటీ డైరెక్టర్ మైకెల్‌ల్యాథం, జిల్లా సీఎఫ్‌బీటీ కోఆర్డినేటర్ వలీఖాన్, ఎంఈఓ సిరాజుద్దీన్, ఏపీఎం కృష్ణకుమారి, అంగన్‌వాడీ కార్యకర్త గీతావాణి, ఉపాధ్యాయులు, మండల విద్యాకోఆర్డినేటర్ భైలప్ప పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు అలసత్వం వహిస్తే చర్యలు

### రాజీవ్ విద్యామిషన్ పీఓ ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న రాజీవ్ విద్యా మిషన్ పీఓ రామచంద్రారెడ్డి

హిందూపురం రూరల్, న్యూస్‌లైన్: ఉపాధ్యాయులు విధి నిర్వహణలోగాని, పాఠశాల అభివృద్ధిలో గాని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని రాజీవ్ విద్యామిషన్ పీఓ రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక విద్యాచైతన్య కార్యాలయంలో జరిగిన మహిళా సంఘాల లీడర్లు, విద్యా చైతన్య గ్రామ కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశానికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుంచి సెంట్రల్ ఫార్ బ్రిటీష్ టీచర్స్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ అధికారులు, అంతర్జాతీయ డైరెక్టర్ ఉత్తర కొరియా వారు నేవెల్ మెక్‌బైన్, భారతదేశ డైరెక్టర్ (సీఎఫ్‌బీటీ) మైకెల్ ల్యాథం, సీఎఫ్‌బీటీ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్(హైదరాబాద్) సుభాషిణి , సీఎఫ్‌బీటీ జిల్లా కోఆర్డినేటర్ వలీఖాన్, ఆగాఖాన్ ఫౌండేషన్ రాజన్, ఐకేపీ ఏసీ శ్రీదేవి, ఎంఈఓ సిరాజుద్దీన్‌లు హాజరయ్యారు. సమావేశంలో విదేశీ బృందం పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్య ఎలా ఉందని ఆరా తీశారు. పాఠశాల నిధులను సక్రమంగా వినియోగించాలని ఉపాధ్యాయులు పీఓ సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం క్రిష్ణకుమారి, మండల విద్యాచైతన్య కోఆర్డినేటర్ భైలప్ప, ఎమ్మార్పీలు రామ్మోహన్, మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

CfBT UK team visit to project site along with SSA Project Officer

ఆంధ్రజ్యోతి

హిందూపురం జోన్



మంగళవారం 05-07-2011 6

హిందూపురం, పెనుకొండ, లేపాక్షి, చిలమత్తూరు, గోరంట్ల, సోమందేపల్లి, రొద్దం, పరిగి



# ప్రభుత్వ పాఠశాలల్లో హాజరుశాతం పెంచాలి

## ఇంగ్లాండ్ సీఎఫ్‌బీటీ ప్రతినిధుల పిలుపు ❖ కొటిపి, వీవర్స్‌కాలనీ పాఠశాలల పరిశీలన

హిందూపురం రూరల్,జూలై 4(ఆన్‌లైన్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో గ్రామైక్య సంఘం సభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని ఇంగ్లాండ్‌కు చెందిన సెంటర్ ఫర్ బ్రిటీష్ టీచర్స్ సర్వీసు సొసైటీ (సీఎఫ్‌డీటీ) ప్రతినిధులు పిలుపునిచ్చారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఇంగ్లాండ్‌కు చెందిన సీఎఫ్‌బీటీ ప్రతినిధులు నెవెల్ మెక్‌బైన్, మైఖెల్‌తో పాటు హైదరాబాద్ ప్రాజెక్టు మేనేజర్ సుబాషిణి సోమవారం మహిళాసంఘం సభ్యులు, విద్యాచైతన్య సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, చదువుపట్ల విద్యార్థుల్లో విద్యాచైతన్యం పనితీరును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మండలంలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రాపౌట్‌ల విషయంలో ఉపాధ్యాయులతో పాటు మహిళా సంఘం సభ్యులు విద్యాచైతన్యం సంస్థ ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. అలాగే విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో పరిశుభ్రత, మౌళిక వసతులపై విద్యా కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు సమీక్ష జరపాలన్నారు. అలాగే విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో పరిశుభ్రత, మౌలిక వసతులపై అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలల్లోను మరుగుదొడ్లు ఉండేలా చూసి వాటిని విద్యార్థులు వినియోగించుకోనేలా అవగాహన పెంచాలన్నారు.

**కొటిపి, వీవర్స్‌కాలనీ పాఠశాలల పరిశీలన**

మండలంలోని కొటిపి, వీవర్స్‌కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను సీఎఫ్‌బీటీ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న బోధన సదుపాయాలు, మౌలిక వసతులపై ఉపాధ్యాయులతో ఆరాతీశారు. అలాగే మధ్యాహ్న భోజనంలో మెను ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వీవర్స్‌కాలనీలో ఉన్న ఇళ్ళ సంఖ్య, ఎంత మంది పిల్లలు ఉన్నారు వారిలో ప్రభుత్వ పాఠశాలకు ఎంత మంది హాజరవుతున్నారు అనే విషయంపై కూడా అడిగి తెలుసుకున్నారు.



టీచర్లకు సూచనలిస్తున్న సీఎఫ్‌బీటీ ప్రతినిధులు

**విద్యార్థులకు అట వస్తువులు పంపిణీ చేయాలి**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యాభోదన పుస్తకాలతో పాటు ఆటల వస్తువుల కూడా సీఎఫ్‌బీటీ తరపున అందేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు ప్రతినిధులతో కోరారు. ఇందుకు స్పందించిన ప్రాజెక్టు మేనేజర్ సుబాషిణి ఆటల వస్తువుల విషయంలో పంపిణీ జరిగేలా కృషి చేస్తామన్నారు. ఎంఈఓ సిరాజుద్దీన్, విద్యాచైతన్యం జిల్లా కోఆర్డినేటర్ వలిఖాన్, ఎమ్మార్పీలు రాంమోహన్‌రెడ్డి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

CfBT UK team visit to govt. school at Kotipi, weavers’ colony, Hindupur Mandal